Metro India 0-13/02/14

# 'Metro stations example of lean construction'

**METRO NEWS**/HYDERABAD

Hyderabad Metro Rail managing director N V S Reddy said on Wednesday that the design of Metro stations as 'cantilever stations' was an engineering marvel and a fine example of lean construction.

Addressing as the chief guest in the inaugural session of Productivity Week celebration at BHEL on 'Lean Management for Productivity Enhancement' on Wednesday, N V S Reddy said that adoption of lean management and lean construction practices, design innovations and conversion of project from a simple transportation engineering project to a multipurpose socio-economic project



started winning coveted global awards for the HMR project including 'The Best Engineering Project of 2013' award at New York and RoSPA (Royal Society for Prevention of Accidents) Gold Award for 'Construction Safety and Occupational Health' at Glasgow, UK.

Reddy said that in lean management, the emphasis is on quality, value addition and better customer satisfaction. He highlighted lean construction practices being followed in the Hyderabad Metro Rail project like optimal engineering solutions, better construction methods, conversion of 85 per cent of the Metro works into 'pre-casting' mode, etc. Responding to the challenge of managing traffic in congested roads during Metro construction, lean management practices have been adopted to minimise inconvenience to road users. He further mentioned that successful completion of Hyderabad Metro Rail project would add value to Hyderabad city.

Namasthe Telangana DT 13/02/14

# పరిశ్రమలు ఉత్పత్తి, భద్రతా ప్రమాణాలను పాటించాలి

## మెట్రో రైల్ ప్రాజెక్టు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి

భెల్, ఫిబ్రవరి12(టీమీడియా): వినియోగదారుల సేవే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ఉత్పాదకతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని మెట్రోరైల్ ప్రాజెక్టు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి అన్నారు. బుధవారం భెల్ అడ్మిన్ కార్యాలయంలో ఏటా నిర్వహించే ఉత్పాదక వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి రంగాల్లో భారతదేశంతో ఎన్నో దేశాలు పోటీ పడుతున్నాయని, అదే పంథాలో ముందుకు సాగాలని తెలిపారు. నాణ్యతతో కూడిన ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో డిమాండ్‌ను కొనసాగించే విధంగా ప్రయత్నించాలన్నారు. ప్రపంచ మార్కెట్‌ను ప్రేరేపించే విధంగా నాణ్యతా ప్రమాణాలతో ఉత్పత్తులను తయారు చేయాలని పేర్కొన్నారు. ఉత్పత్తితోపాటు భద్రతాప్రమాణాలను పాటిస్తూ కార్మిక శ్రేయస్సుకు కృషి చేయాలని అన్నారు. తాను నిర్వహిస్తున్న మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మాణంలో ఇంతవరకు ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని తెలిపారు. ఇదే విధానాన్ని అన్ని పరిశ్రమల్లో కొనసాగిస్తే కార్మికులకు రక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీహెచ్‌ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రవిచంద్రన్, ఎంకే శర్మల తోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Sakshi (Medak Dist.) Dt 13/02/14

# అధునాతన దేవాలయం భెల్

- ఉత్పాదకతలో అగ్రగామి
- హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి




భెల్, న్యూస్‌లైన్ : ఉత్పాదకతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో భెల్ అగ్రగామిగా నిలిచిందని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. భెల్ పరిశ్రమ ఉత్పాదకత వారోత్సవాలు బుధవారం భెల్ పరిపాలనా భవన్‌లో ప్రారంభమయ్యాయి. ఎన్వీఎస్ రెడ్డి జ్యోతి వెలిగించి వారోత్సవాలను ప్రారంభించారు. భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. రవిచందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్వీఎస్ రెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ భెల్ అధునాతన దేవాలయమన్నారు. ఈ మధ్య కాలంలో ఆర్థిక సరళీకృత విధానాల వల్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇబ్బందుల్లో పడ్డాయని, దీనిని అధిగమించి భెల్ పరిశ్రమ ముందుకు వెళుతోందన్నారు. యువ ఇంజినీర్ల ఆలోచనా సరళిని సరైన విధంగా వినియోగించుకోవాలని సూచించారు. జపాన్, చైనా దేశాల స్థాయికి భారత్ ఎదిగి ఉత్పత్తులను పెంచాలని విజ్ఞప్తిచేశారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్య పద్ధతిలో ప్రపంచంలోనే అతి పెద్దదన్నారు. భెల్ ఈడీ రవిచందర్ ప్రసంగిస్తూ భెల్ ఉత్పాదకత మెరుగుపడిందన్నారు. పలు ఉత్తమ అవార్డులను కూడా సాధించామని, మునుముందు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతామన్నారు. కార్యక్రమంలో భెల్ అధికారులు ఎంకె.శర్మ, పి.జగదీశ్వరారెడ్డితోపాటు పరిశ్రమలోని పలువురు అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

Surya

Dt. 13/02/14

# బిహెచ్ఇఎల్ ఉత్పాదక వారోత్సవాలు ప్రారంభం

రామచంద్రాపురంలో బిహెచ్ఇఎల్ ఉత్పాదక వారోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హెచ్ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్‌విఎస్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికంగా పరుగులు తీస్తున్న ఆధునిక ప్రపంచంలో నూతన విజ్ఞానానికి చక్కని అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చులో వస్తువులను ఉత్పత్తిచేసే దేశాలు ప్రపంచ మార్కెట్‌తో పోటీపడుతున్నాయన్నారు. వస్త్రోత్పత్తుల్లో భారతదేశం మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. అదే కనుక జరిగితే ఆరు నుంచి తొమ్మిది కోట్ల ఉద్యోగ అవకాశాలు పొందగలమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్ రవిచందర్, ఎం.కె.శర్మ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. -మేజర్‌న్యూస్, పిటీబ్యూరో



Vaartha

D - 13/02/14

# ప్రపంచ మెట్రో రైళ్లకు ధీటుగా హైదరాబాద్ మెట్రో రైల్: ఎన్‌వియస్.రెడ్డి

**గచ్చిబౌలి,ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 మెట్రో రైళ్లుఉన్నాయని, వాటన్నింటికి ధీటుగా హైదరాబాద్ మెట్రోరైల్ నిర్మాణం జరుగుతుందని హైదరాబాద్ మెట్రోరైల్ ఎండి ఎన్‌వియస్ రెడ్డి పేర్కొన్నారు. బీహెచ్‌ఇఎల్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్పాదక వారోత్సవాలను బుధవారం పరిశ్రమ ఆవరణలో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్‌వియస్ రెడ్డి మట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైల్ నిర్మాణం పూర్తి కాకముందే ఎన్నో ప్రశంశలను అందుకుంటుందని పేర్కొన్నారు. కాలుష్యరహిత, సమయాభావంలేని ప్రయాణాన్ని మెట్రోరైల్ ప్రజలకు అందిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో బీహెచ్‌ఇఎల్ మంచి పేరు ప్రఖ్యాతులు సాధిస్తుందని, భారత ఆర్థిక వ్యవస్థలో విజయవంతమైన సంస్థగా గుర్తింపు ఉందన్నారు. విద్యుత్ పరికరాల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. నేడు చైనా పరిశ్రమలు, ఉత్పాధనల కారణంగా ఎన్నో దేశాల ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాబిన్నం అయ్యాయని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయన్నారు. కానీ ఇటువంటి ఆటుపోట్లను ఎదుర్కొని సైతం భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. భారతదేశానికి చైనాతో పోలిక పెట్టాల్సిన అవసరం లేదని, అణుబాంబుల దాడితో అట్టడుగుకు చేరుకొని తిరిగి కొద్ది సంవత్సరాల్లోనే ఎంతో అభివృద్ధి సాధించిన జపాన్ వంటి దేశంలో పోల్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రోరైల్ నిర్మాణ విషయాలను, మెట్రోరైల్ బోగీల పనితీరును ఆయన కార్మికులకు వివరించారు. భారతదేశం ఐటి సెక్టార్‌లో మంచి విజయం సాధించిందని, ఇదే విజయాన్ని ఉత్తమ పని సంస్కృతి, నిర్వహణతో ఉత్పాదక రంగంలోనూ సాధించవచ్చన్నారు. భారత్ తన ఉత్పాదక రంగాన్ని మరింత పటిష్టంచేసుకొని ఈ రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీహెచ్‌ఇఎల్ ఇడి రవిచందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బీహెచ్‌ఇఎల్‌లో ఉత్పాదక వారోత్సవాలను నిర్వహిస్తూ కార్మికులను ఉత్పాధకతపై చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎంకె.శర్మతో పాటు సంస్థ ఇంజనీర్లు, మేనేజర్లు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎన్‌వియస్ రెడ్డి